తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08
మంగళవారం
15 అక్టోబర్ 2024



# బూడిద వాహనాల లోడ్‌తో..
# బహు ఇక్కట్లు..!!





- ఓవర్ లోడ్‌తో కూడిన వాహనాల తనిఖీ ఏదీ?
- స్వరాష్ట్రంలో పర్యవేక్షణ లోపంతో వాయు కాలుష్యం
- పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం

**కృష్ణ, అక్టోబర్ 14 (జనంసాక్షి)** కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణలోకి ప్రవేశించి బూడిద లారీలను, టిప్పర్లను తనిఖీ చేయకుండా సరిహద్దు చెక్ పోస్ట్ నుంచి రాష్ట్రంలో, అనుమతిస్తున్నారని పలువురు రాజకీయ నాయకులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలోకి రాత్రి, పగలు, రాష్ట్రంలో ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేసి వదలాలని రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ప్రత్యేక పోలీస్ విభాగం, ఎక్సైజ్ పోలీసులు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. అయితే రాష్ట్రంలో ప్రవేశించి అన్ని వాహనాలను తనిఖీ చేస్తున్న బూడిద లారీలను మాత్రం తనిఖీ ముమ్మరంగా చేయకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బూడిద లారీలు, ఓవర్ లోడుతో, ఓవర్ స్పీడ్ తో, సరిగ్గా బాడీ కవర్, తడపల్,కప్పకుండా దుమ్ము, దుమారంతో, ర్యాష్ గా (ఓవర్ టేక్ తో)వస్తున్నాయని, బైక్ పైన వెళ్తున్న ప్రయాణికులు, పరిధిలో ఉన్న గ్రామం ప్రజలు, ఇబ్బంది పడుతున్నారని,ఆరోపణలు కూడా వస్తున్నాయి. కర్ణాటకలో రాయచూరు జిల్లా శక్తి నగర్ థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి బూడిద లోడుతో రాష్ట్రంలోకి ప్రవేశించి ఇక్కడ నుంచి తెలంగాణ రాజకీయ అధికారులు అండ దండలతో రాజధాని కేంద్రం, చుట్టూ పక్కలో ఉన్న ఇటుక బట్టిలకు బూడిదలను సరఫరా చేస్తున్నారు. అయితే తనిఖీలు చేయకపోవడంతో వాటిలో విలువైన వస్తువులు నగదు, మద్యం, రవాణా జరుగోచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నత అధికారులు వీటిపై దృష్టి సారించి తనిఖీలు చేయాలని, పలు రాజకీయ నాయకులు పార్టీలు కోరుతున్నారు.



# సంజీవన్‌రావ్‌పేట..
# ఘటనపై అదనపు
# కలెక్టర్ ఆరా

**ఇద్దరు భగీరథ ఏఈ లపై సస్పెన్షన్ వేటు**

**పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్,**

**పలువురికి షోకాష్ నోటీసులు..!**

వార్త మెయిన్‌లో..

# ప్రజావాణి దరఖాస్తులకు సకాలంలో పరిష్కారం చూపాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ సూచించారు.సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల తో కలిసి ఆమె స్వీకరించారు. ప్రజావాణిలో భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో ప్రాధాన్యతను బట్టి సత్వరమే కొన్నింటిని పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టరు గరిమా నరుల, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి 30 అర్జీలు వచ్చినట్లు కలెక్టరేట్ ప్రజావాణి సిబ్బంది తెలిపారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

**కౌడిపల్లి అక్టోబర్ 14 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లిలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీకి పాల్పడిన ఘటన మండల కేంద్రమైన కౌడిపల్లిలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం...రమావత్ దేవిచంద్ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయానికి వారి కుటుంబ సభ్యులతో మెదకు వెళ్లి తిరిగి అదే రోజు సాయంత్రం 6 గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి.గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళం పగల గొట్టి ఇంట్లో ఉన్న (లెనోవా టాబ్,హెచ్.పీ లాప్టాప్,వన్ ప్లస్ హెయిర్ బోర్డ్స్,చార్జింగ్ అడాప్టర్,)ను అపహరించారు.వాటి విలువ సుమారు 95,000 ఉంటుందని తెలిపారు.బాధితుడు దేవిచంద్ ఫిర్యాదు మేరకు ఎస్సై రంజిత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# స్వచ్ఛందంగా రోడ్డుకు మరమ్మతులు



**ఝరాసంగం, అక్టోబర్ 14(జనం సాక్షి) :** మండల కేంద్రమైన ఝరాసంఘంలోని బుడగ జంగం కాలనీకి సమీపంలో గల ప్రధాన రహదారిపై వర్షాలకు భారీ గుంత ఏర్పడింది. తరచూ ప్రమాదాలు జరుగుతున్న స్థానిక ప్రజా ప్రతినిధులు , అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎంతోమంది వాహనాచోదకులు గుంతలో పడి తీవ్ర గాయాలకు గురై ఆసుపత్రి పాలయ్యారు. దీన్ని గమనించిన తీన్మార్ మల్లన్న టీం సభ్యులు జహీరాబాద్ ఇంచార్జీ నర్సింలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిమెంటు, కంకర్ తో గుంతలను ముయించారు. ఈయన చేసిన పనిని గమనించిన వాహన చోదకులు, ప్రజలు అభినందించారు.

# అక్రమాలకు పాల్పడుతున్న మీ సేవ కేంద్రంపై చర్యలు తీసుకోండి

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితుడు



**తూప్రాన్ సెప్టెంబర్ 14( జనం సాక్షి) :** అధికారుల అండతో మీ సేవ పేరుతో అక్రమ ఆస్తులను కుడపెట్టుకుంటూ అధికారులను చేతుల్లో పెట్టుకుని అక్రమాలకు పడుతున్న హనుమాన్ కామ్యునికేషిన్ పై చర్యలు తీసుకోవాలని అని రావెల్లి గ్రమానికి చేందిన గణేష్ సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేశాడు. రాపల్లి గ్రామానికి చెందిన మన్న రాజు తండ్రి మిన్నె కిషన్ పోతరాజుపల్లి లో హనుమాన్ కమ్యూనికేషన్ ను అక్రమంగా తన పేరట మీ సేవ కేంద్రం నిర్వహిస్తున్నాడు. రావెల్లి శివారులో 438 సర్వే నెంబర్ లో అతనికి అతను వణానికి ఈ సర్వే నంబర్ లో ఎటువంటి భూమి లేకున్నా అక్రమంగా 8 గుంటల అసైన్డ్ భూమిని తూప్రాన్ రెవెన్యూ అధికారులు ఇన్చార్జి తహసిల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ నాగరాజు తప్పుడు నివేదికల ప్రకారం మన్న రాజు తన పేరిట అక్రమంగా చేసుకొని పట్టా పాస్ బుక్ పొందాడు అని ఆరోపించారు.రావెల్లి శివారులో కానుకుంట కుంట అనేది సర్వే నెంబరు 346లో ఉండగా రెవెన్యూ అధికారులు సర్వేయర్. సహకారంతో వేరే నంబర్ లో కాసుకుంట కుంట ఉన్నట్లు సర్వే మ్యాప్ ను మార్పు చేసి అక్రమానికి పాల్పడ్డారు అని అన్నారు .గ్రామ శివారులో 28 ఎకరాలు ఉన్న చెరువు శిఖం భూమిని తూప్రాన్ లో రెవెన్యూ అధికారుల సహకారంతో మత్స్య సహకార సంఘం నుంచి లబ్ది పొందేందుకు 65 ఎకరాలుగా పెంచి నిబంధనలకు నిరుద్ధంగా రికార్డ్ పెంచి మార్పు చేయడం జరిగింది అని తెలిపారు. భూ శివారులో సర్వే నెంబరు 445లో ప్రా సీతర్ రికార్డు ప్రకారం 30 గుంటలు మాత్రమే రికార్డులో ఉన్నది. కానీ ధరణిలో ఉన్న ఆప్షన్లను తనకు అనుకూలంగా మలుచుకొని 30 గుంటల భూమి 5 ఎకరాల 17 గుంటలుగా మార్చి వేశారు అని అన్నారు . ఈ 5 ఎకరాల 17 గుంటల సిలింగ్ భూమిని గ్రామానికి చెందిన పలువురు వద్ద లక్షల రూపాయలు వసూలు చేసి పెట్టాగా మార్చి వారికి ఒకటి రెండెకరాల మేర పాస్ బుక్కులు ఇప్పించడం జరిగింది అన్నారు. వీటితోపాటు సర్వేనెంబర్ 144 లో 20 ఎకరాల 15 గుంటల విస్తీర్ణం ఉంది. ఇందులో ఎకరాల 23 గుంటలు పట్టా భూమి ఉండగా ఇందులో సీలింగ్ 11 ఎకరాల 32 గుంటల ఉంది. ఈ భూమిని తూప్రాన్ రెవెన్యూ అధికారుల సహకారంతో పట్టా భూముల మార్చేందుకు తూప్రాన్ రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ అప్రూవల్ కోసం పంపించరూ .ఇలా మీసేవ పేరిట రెవెన్యూ అధికారులే తూప్రాన్ రేవెన్యూ అధికారులు దువ్వటి తహసిల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ నాగరాజు మరియు మరి కొంత మందితో కుమ్మక్కై చాలా అక్రమాలకు పాల్పడుతున్న పోతురాజు పల్లి హనుమాన్ కమ్యూనికేషన్ నిర్వాకుడు మన్న రాజు పై విచారణ చేపట్టి అందుకు సహకరిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవలని జిల్లా కలెక్టర్ కి ప్రజావాణి లో పిర్యాదు చేశారు.



## మాజీ మంత్రి హరీష్ రావు కలిసిన పట్నం మాణిక్యం



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని నిర్వహించిన “అలయ్ బలయ్” కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను డిసిసిబి వైస్ చైర్మన్ పట్ట మాణిక్యం, యువ నాయకులు పట్నం రవితేజ కలిసి దసరా శు భాకాంక్షలు తెలియజేసి ప్రభుత్వం అందజేశారు.

## పులి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**గండీడ్, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** వరంగల్ జిల్లా దేశాయ్ పేట గ్రామంలో మహాత్మా జ్యోతి రావు పులే విగ్రహా ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బిసి విద్యార్థి సంఘ జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం విద్యార్థి సంఘం అధ్వర్యంలో మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మోహన్, వేణు , బీజేపి మండల అధ్యక్షుడు కృష్ణ , బీసీ సంఘా రాష్ట్ర నాయకులు దోమ వెంకటయ్య , సంఘం నాయకులు గుల్ల శ్రీనివాస్ , పత్తి గోపాల్ , రాజకుమార్ , కుడుముల రాజు , హరి ప్రసాద్ , చందు , రాజు , రామకృష్ణ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్‌ను సన్మానించి అభినందించిన జర్నలిస్టులు




**మహబూబ్ నగర్ టౌన్ అక్టోబర్ 14 (జనం సాక్షి) :** మూడో చైర్మన్ గా నూతనంగా ఇటీవల నియమితులైన లక్ష్మణ్ యాదవ్ ను మహబూబ్ నగర్ కు చెందిన పలువురు జర్నలిస్టులో జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్య ఫోటోగ్రాఫర్ కృష్ణ, టీఎస్ న్యూస్ గోకులం వెంకటేష్, డిడి న్యూస్ ఛానల్ రిపోర్టర్ గోకులం రవికుమార్, మెట్రో న్యూస్ బ్యూరో వెంకటయ్య, ఈనాడు స్టాప్ చంద్రశేఖర్, మాజీ ఆంధ్రజ్యోతి మేనేజర్ యాదయ్య, పలు చానల్ల ఫోటోగ్రాఫర్లు, రిపోర్టర్లు పాల్గొన్నారు.



ముడా చైర్మన్‌గా నూతనంగా నియమితులైన లక్ష్మణ్ యాదవ్ ను మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ డి మహేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

**మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబర్ 14 (జనంసాక్షి)**



## దావత్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కౌడిపల్లి అక్టోబర్ 14 ( జనం సాక్షి ) :** కౌడిపల్లి మండలం ధర్మసాగర్ గేట్ వద్ద దావత్ ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ దాబా ప్రారంభోత్సవానికి సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యి రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కస్టమర్లకు సౌకర్యవంతంగా నాణ్యతతో కూడిన రుచికరమైన వంటలను అందిస్తూ వారి మన్ననలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ యజమాన్యం రాజేందర్,రవీందర్ వారి కుటుంబ సభ్యులు,సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గుంజరి ప్రవీణ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్,కౌన్సిలర్ పంబాల బిక్షపతి,,బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి,సత్యం గౌడ్,రింగుల ప్రసాద్, మంగల్పర్తి సందీప్,పోల నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావును కలిసిన దేవేందర్ రెడ్డి బృందం



**శివ్వంపేట అక్టోబర్ 14 (జనంసాక్షి ):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభ పక్ష ఉపనేత తన్నీరు హరీష్ రావు ను నగరం లోని కొకపేట లోని ఆయన నివాసం లో మంగళవారం మాజీ కార్పొరేషన్ చైర్మన్, నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి, తాజా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రగౌడ్ లు ఆయన ను మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రొఫెసర్ సాయిబాబా అంత్యక్రియల్లో బీఎస్పీ నేత శ్రీనివాస్



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 14 :** విప్లవ మేధావి, ప్రొఫెసర్ సాయిబాబా అంత్యక్రియలు సోమవారం హైదరాబాదులో జరిగాయి. ఈ అంత్యక్రియలకు చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన బీఎస్పీ జిల్లా నాయకుడు ముచ్చాల శ్రీనివాస్ హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పీడిత ప్రజల కోసం పరితపించి అంగవైకల్యంతో ఉండి కూడా సమాజ మార్పు కోసం ఎంతో కృషి చేశారని ఆయన మరణం చాలా బాధాకరమని అన్నారు. ఆయన స్ఫూర్తితో యువత సమాజ మార్పుకై పనిచేయాలని కోరారు. సంతాపం ప్రకటించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కార్యకర్తలకు అండగా ఉండేది బిఆర్ఎస్ పార్టీ

### మెదక్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ బ్యూరో,అక్టోబర్ 14 (జనంసాక్షి) :** పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. జిల్లాలోని హవెలిఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన బీఅర్ఎస్ పార్టీ కార్యకర్త బుస్సా సత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. అదే విధంగా మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామానికి చెందిన మార్గం యాదగిరి ఇటీవల విద్యుత్ షాక్ ప్రమాదంలో మరణించాడు. ఇద్దరికీ పార్టీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చొప్పున ఇద్దరికీ రూ. 4,00,000/- విలువ గల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను సత్తయ్య సతీమణి బుస్సా ముత్యాలుకు,యాదగిరి సతీమణి మార్గం లక్ష్మి లకు సోమవారం నాడు మెదక్ లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు ప్రమాద వశాత్తు ఏమైనా జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండటానికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారన్నారు. ఇంట్లో కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కుతో ఆర్థికంగా కొంత ఊరట కలుగుతుందని



పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యం. దేవేందర్ రెడ్డి, హవెలిఘనపూర్ ఘనపూర్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, అంజ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యమ్ లావణ్య రెడ్డి. మెదక్ మాజీ వైసీపీ మార్గం అంజనేయులు శమ్నాపూర్ మాజీ సర్పంచ్ లింగం,మాజీ వైస్ ఎంపీపీ రాధాకిషన్ యాదవ్, నాయకులు కిష్టయ్య, రాజు, శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, సతీష్ రావు, రాజేశ్వర్ రావు, యువ నాయకులు వినయ్, అనిల్, హరీష్,చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకలపై ఉక్కుపాదం మోపుతున్న పాలకులు

**ఆత్మకూర్ (జనంసాక్షి) :** హక్కులపై ప్రశ్నిస్తున్న మేధావుల గొంతుకలపై బిజెపి ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు విమర్శించారు. అమరచింత మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, అమరచింత మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్ మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల హక్కులకై వామపక్షాలు వామపక్ష భావజాలం గల మేధావులు కవులు కళాకారులు పోరాడుతున్నారన్నారు. వారిని వామపక్ష తీవ్రవాదులుగా ముద్ర వేసి ఉపాచట్టం కింద జైల్లో పెట్టి వారి చావులకు కారణం కావడం దుర్మార్గమన్నారు. సాయిబాబా ప్రొఫెసర్ గా సమాజానికి మేధావులను విద్యావంతులను అందించారన్నారు. ఆదివాసీల కు అన్యాయంపై పోరాడాలన్నారు. ఆయనపై నక్సలైట్ల ముద్ర వేసి అండా పదేళ్లు నిర్బంధించారన్నారు. కోర్టు తీర్పుతో న్యాయం గెలిచి బయటకు వచ్చారన్నారు. జైలు జీవితం వల్ల తీవ్ర అనారోగ్యం పాలవటంతోనే గుండెపోటుతో మరణించారు అన్నారు. ఇదే పద్ధతిలోవరవరరావును జైల్లో పెట్టారని, పాత్రికేయులు గౌరీ లంకేష్ ను చంపేశారన్నారు. లంకేష్ ను



చంపిన వారిని సన్మానించటం దుర్మార్గానికి పరాకాష్ట అన్నారు. దేశంలో 90 శాతం ఉన్న పేద ప్రజల హక్కులను, బతుకుదెరువును కాలరాస్తూ సంపన్నులు ఆదాని అంబానీ లకు ఊడిగం చేస్తోందన్నారు. అన్యాయమని ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని కేంద్ర బిజెపి ప్రభుత్వం తప్పుడు కేసులతో అణచివేస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం అన్యాయానికి గురైన అన్ని వర్గాల ప్రజలు సంఘటితం కావాలన్నారు. సిపిఐ అమరచింత మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు రవీందర్, శ్యాంసుందర్, ఎర్రన్న, సౌలు తదితరులు పాల్గొన్నారు.

# దత్తృత్వంతో కంపచెట్ల తొలగింపు



**నర్వ (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలో, బీటి రోడ్ నుండి రాంపూర్ గ్రామానికి వెళ్లే దారికి ఇరువైపులా కంపచెట్లు, ముళ్ళపొదలు ఉండడం వలన, ప్రయాణికులు,ప్రమాదాలకు గురవుతూ చాలా ఇబ్బందులకు గురవతున్నారు. రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగారదని సొంత ఖర్చులతో జేసీబీతో కంపచెట్లను తొలగించడం, గుంతలను పుడ్చడం జరిగింది. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఈ కార్యక్రమం చేశామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ నాయకుల దతృత్వానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, డీసీసీ జనరల్ సెక్రటరీ, నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగన్నగారి వివేకవర్ధన్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి భట్టుమూర్తి, మాజీ సర్పంచులు, కుర్వరాములు, గౌస్ మియ్యా, నర్సిములు గౌడ్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర ర్యాలిని విజయవంతం చేయండి

**గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి**



**మల్దకల్ (జనంసాక్షి) :** గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఆధ్వర్యంలో బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర డాక్టర్ విజయకుమార్ గాంధీ సిద్ధాంతాల ప్రచారం కోసం చేనేత వస్త్రధారణ ప్రోత్సహించడం,స్వదేశీ వైద్యము,సేంద్రియ వ్యవసాయం,ప్రకృతి, పర్యావరణం,జీవవైవిద్యాన్ని కాపాడుట మొదలైన గాంధీ సిద్ధాంతాల ప్రచారం కోసం అలంపూర్ నుండి అచ్చంపేట ఉమామహేశ్వర వరకు 100 రోజులు 1000కిలోమీటర్లు పాదయాత్ర మంగళవారం గద్వాల్ జిల్లా కేంద్రం చేరుకుంటుంది.స్థానిక గాంధీ చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్,వరకు 200 మంది విద్యార్థులచే గాంధీ వేషధారణతో ఉదయం 10.00 గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నాం.ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యేబండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.ఈ పాదయాత్ర ర్యాలీలో ఉపాధ్యాయులు, మహిళలు, యువకులు,పురప్రముఖులు, గాంధేయ వాదులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీగాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనాల ప్రభాకర్ రెడ్డిఒక ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు రాజు సాగర్, ప్రధాన కార్యదర్శి హన్మి రెడ్డి,నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్,మోటివేషనల్ స్పీకర్ ఈశ్వర్,ఆంజనేయులు,శ్రీనివా సులు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి వాల్మీకి విగ్రహ పున: ప్రతిష్టా మహోత్సవములు



**మల్దకల్ అక్టోబర్14(జనం సాక్షి) :** మండల కేంద్రంలోని శ్రీ వాల్మీకి దేవాలయంలో ఈనెల 15 నుండి17 వరకు మల్దకల్ గ్రామములో నూతనంగా నిర్మాణముగావించిన శిలామంటపములోవాల్మీకి విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవములు జరుగుతాయి.హరివాయు గురువుల ప్రేరణచే జ్ఞానభక్తి వైరాగ్యము కొరకు వేదమూర్తులైన బ్రాహ్మణములు,గ్రామపెద్దలు, గ్రామ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇట్టి ప్రతిష్టాకార్యక్రమము బ్రహ్మశ్రీ జె.రమేశాచార్యులు మల్దకల్ సహస్రధిక ప్రతిష్టానచార్యులు (1044) వారి బృందంచే యజ్ఞము నిర్వహించబడును. 15నఉదయంగణపతి పూజ, పుణ్యా వాచనం,గోపూజ, ధ్వజరోహణము,యాగశాల ప్రవేశం,వాస్తుపూజ,యోగిని సర్వత బద్రమంత ఆహ్వానము రక్షాబంధనం,ఋత్వికరణము, యోగా అగ్ని ప్రతిష్ఠా హోమములు, జపములు, సాయంత్రం జలాధివాసము, మంత్రపుష్పం,స్వస్తివాచనం, మహామంగళహారతిఊరేగింపు 16నఉదయంఆవాహిత దేవతా హోమములు,గణపతి, పురుషాసూక్త, మన్యు, పౌవమాన,శ్రీసూక్త, రామాయణసూక్త హోమం సాయంత్రం: దీక్షహోమం,గ్రామోత్సవం, మహాసన్నము,జలాదివాసం శయ్యాదివాసం, పుష్పాధివాసం, ధాన్యాధివాసం మహామంగళహారతి,స్వస్తి, తీర్థప్రసాదముల వితరణ 17న ఉదయం 5-05 ని.లకు రోహిణి నక్షత్రయుక్త మందు వాల్మికి విగ్రహము ప్రతిష్ఠలు,నేత్రోన్మీలనం,ప్రాణ ప్రతిష్ఠ జ్వాలాదర్శనం, గోదర్శనం, కుంభం, బలిహరణం పూర్ణాహుతి, ఆశీర్వచనంకార్యక్రమములు1-00 గంటకు అన్నదానం. ప్రతిరోజు వాల్మీకి రామాయణ పారాయణము ప్రవచనములు, భజనలు కలవు. కావున భక్తాదులు ఈ కార్యక్రమ సందర్భముగా జరిగే పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రతిష్ట కార్యక్రమములను తిలకించి స్వామి వారి ఆశీర్వాదాన్ని పొందగలరని మల్దకల్ గ్రామ వాల్మీకి సంఘం తెలిపారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే విజయుడు



**మానవపాడు, అక్టోబర్ 14 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామానికి చెందిన మధు నూతన గృహప్రవేశానికి వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు సోమవారం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విజయుడు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గజేందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,లోకేష్ రెడ్డి,కరుణకర్, రాజశేఖర్,బుజ్జి, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# విలీన సభను విజయవంతం చేయండి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రం లో నిర్వహించే ఈ నెల 20న జరిగే ఈ ఎఫ్ టి యు టి యు సి ఐ విలీన సభ గోడపత్రిక ను నేడు నారాయణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో పోస్టర్ విడుదల చేశారు.ఈసందర్బంగా ఈ ఎఫ్ టి యు జిల్లా జిల్లా కార్యదర్శి బి నరసింహ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు డివిజన్ ప్రశాంత్ ప్రశాంత్ లు మాట్లాడుతూ దేశ జనాభా లో 45 కోట్ల కార్మికుల్లో కేవలం 6 కోట్ల మాత్రమే సంఘటిత రంగంలో ఉన్నారు. మిగతా 39 కోట్లకు పైగా ఉన్న అ సంఘటిత కార్మికులు కడు దరిద్రంలో జీవిస్తున్నారు. కనీస వేతనాలు లేవు ఈ ఎఫ్ ఐ, ఏవో ఎఫ్, గ్రాట్యుటి, పెన్షన్లు లేవు సామజిక భద్రత లేదు మొత్తంగా ట్రేడ్ యూనియన్ నిర్మాణమే లేకుండా గాలిలో దీపంలా అభద్రతా జీవితాలు జీవిస్తున్నారు. కార్మికుల భద్రత కై వచ్చిన భీమా చట్టం “ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్సు” ఈ ఎస్ ఐ కార్మికులకు ఎలాంటి దీమా నివ్వడం లేదు భవిష్యతే లేని కార్మికులకు భవిష్యత్ భద్రత చట్టం వల్ల ఎం ఉపయోగమో ఆలోచించాలి. 1978లో ఈ ఎఫ్ టి యు ఏర్పడింది నాటి నుండి నేటి వరకు ఐ ఎఫ్ టి యు అనుబంధం గా వివిధ కార్మిక సంఘాలను నిర్మాణం చేస్తున్నాము 26 రకాల కార్మికుల చట్టభద్ద యూనియన్లు అనుబంధం చేశాము. కనుక ఈ నెల 20 న హైదరాబాద్ లో జరిగే విలీన సభకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు బాలు, నరసింహ, కథలప్ప, నాగప్ప, మల్లేష్, లాలు, నగేష్ , తదితరులు పాల్గొన్నారు.

# పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**జ్యోతిరావు పూలే బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్**



**మక్తల్ అక్టోబర్ 14 (జనంసాక్షి) :** వరంగల్ జిల్లా దేశాయిపేటలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జ్యోతిరావు పూలే బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడుగడుగుల బీసీలను అవమానపరుస్తూ, మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేస్తూ ఆత్మగౌరవంతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ఈ దేశానికి విద్యను అందించిన మహనీయుడు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహాన్ని కూల్చిన దుండగులను అరెస్టు చేయాల్సిందిపోయి వారికి కొమ్ముకాస్తున్న స్థానిక ఎసిపి నందిరాం, సిఐ సుకూరు వెంకన్నలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని వెంటనే దుండగులు అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని కూల్చడం యావత్ బీసీల పై దాడి చేసిందంతో సమానమని, ఎంతో అవమానకరమైన ఘటనని దుయ్యబట్టారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# నేటి నుండి గాలికుంటు నివారణ టీకాలు

**మాగనూరు అక్టోబర్ 14 (జనంసాక్షి) :** మండలంలోని అన్ని గ్రామాలలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నేటి నుండి వచ్చే నెల 14వ తేదీ వరకు పశువులకు ఉచిత గాలికుంటూ వ్యాది నివారణ టీకాలు వేయడం జరగుతుందని పశువైద్యాధికారి రాఘవేంద్ర గౌడ్ తెలిపారు , కావున పశువులు వ్యాది బారిన పడకుండా పశు పోషకులు అందరు తప్పకుండా పశువులకు టీకాలు వేయించుకొవాలని తెలిపారు,

# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ మహోత్సవము

◆ పలు మఠాల పీఠాధిపతుల రాక



**రాయికోడ్,అక్టోబర్ 14 (జనంసాక్షి):**మండల కేంద్రమైన రాయికోడ్ లోఈనెల 15 నుండి 21 వరకు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ పునప్రారంభ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ పురోహితులు సకారం జోషి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా ఏడు రోజుల పాటు అఖండ హరినామ సంకీర్తన భజన సప్తహ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. వివిధ గ్రామాల భజన మండలి సభ్యులు, కళాకారులు పాల్గొంటా రన్నారు. పలువురు ప్రజాప్రతినిధులకు పెద్దలకు విగ్రహ ప్రతిష్టాపనకు సంబంధించిన ఆహ్వానాల కరపత్రాలను కమిటీ సభ్యులు అందించారు. ఈనెల 19న ఉదయం 8 గంటల నుండి గ్రామంలో దేవత విగ్రహాల ఊరేగింపు ఉంటుందన్నారు. తధానంతరం పలు పూజ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ నెల 20న 9 గంటల నుండి స్వస్తి వచనము మూలవిరాట ఆంజనేయస్వామికి అభిషేకం, మండప దేవత హెూమము, మహాగణపతి హెూమం, రుద్ర హెూమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 21న సోమవారం ఉదయం 8 గంటలకు వేద ఘోష మండప దేవత హెూమము తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. తధానంతరం ఉదయం 9 గంటల 42 నిమిషాలకు తొగుట పీఠాధిపతి శ్రీ శ్రీ సద్గురు మాధవానంద సరస్వతి స్వామి వారి కరకములకుచే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం, అనంతరం సప్తహ ముగింపు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమం లో బిచ్కుంద పీఠాధిపతి సద్గురు సోమలింగ శివాచార్య స్వామి, బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ వైరాగ్య శికామణి అవధూతగిరి మహారాజ్, లాడిగిరి హిరేమట్ బీదర్ పీఠాధిపతి శ్రీ శ్రీ గంగాధర్ శివచార్య స్వామి, ఇందూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ సద్గురు చెన్న మల్లికార్జున స్వామి తదితర పీఠాధిపతులు కార్యక్రమంలో పాల్గొననున్నట్లు చెప్పారు. అనంతరం దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. వివిధ గ్రామాల భక్తులు, గ్రామస్తులు, పెద్దలు ,అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

# డప్పూర్‌లో ఘనంగా దేవి వేడుకలు

◆ వేలం పాటలో లడ్డును సొంతం చేసుకున్న మహమ్మద్ సమీర్



**న్యాల్ కల్, అక్టోబర్ 14, (జనంసాక్షి) :** మండలంలోని డప్పూర్ గ్రామంలో ఆదివారం రాత్రి శ్రీ భవాని మాత రథోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా దసరా విజయదశమి పర్వదినం అనంతరం మరుసటి రోజు ఆనవాయితిగా ఉత్సవ నిర్వాహకులు, భక్తులు దేవి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. గ్రామంలోని భవాని మాత ఆలయంలోని భవాని మాతను భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉత్సవ నిర్వాహకులు లడ్డు, ఇతరత్రా దేవి ప్రసాదాలను వేలంపాట నిర్వహించారు. వేలం పాటలో లడ్డూను తన సొంతం చేసుకునేందుకు పలువురు భక్తులు పోటీ పడి సొంతం చేసుకున్నాడు. **దేవి ప్రసాదాన్ని సొంతం చేసుకున్న సమీర్** గ్రామానికి చెందిన మహమ్మద్ సమీర్ నిర్వహించిన వేలంపాటలో పాల్గొని దేవి ప్రసాదాన్ని తన సొంతం చేసుకునేందుకు ఇతరులతో పోటీపడి లడ్డు, ఇతర ప్రసాదాన్ని కైవసం చేసుకున్నాడు. వేలం పాటలో సమీర్ పాల్గొని లడ్డును తన సొంతం చేసుకోవడంతో నిర్వాహకులు సమీర్‌ను ఘనంగా స్వాగతం పలికి శాలువా, పూలమాలతో సత్కరించి దేవి మహాప్రసదాన్ని అందజేశారు. మత సామరస్యానికి ప్రత్యేకతగా యువకుడు మమ్మద్ సమీర్ దేవి రథోత్సవంలో పాల్గొనడం, వేలం పాటలో లడ్డును తన సొంతం చేసుకోవడం పట్ల ఉత్సవ నిర్వాహకులు, పలువురు గ్రామస్తులు, భక్తులు అభినందించారు. కార్యక్రమంలో భక్తులు రవి, ఎల్లారెడ్డి, టిల్లురెడ్డి, అశోక్, నర్సింలు, నాగన్న, విట్టల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వాసవి మాత ఊరేగింపు



**మఖ్తల్, అక్టోబర్ 14 (జనంసాక్షి) :**మక్తల్ పట్టణంలో వేలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 19వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా వాసవి మాత తొమ్మిది రోజులు పూజలు అందుకొని వాసవి మాత అమ్మవారి శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు.దండియా నృత్యాలు, బతుకమ్మ పాటలతో, భజనలతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించుకుంటూ మక్తల్ పూరవీధుల గుండా అంగరంగ వైభవంగా శోభయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్త, కమిటీ అధ్యక్షుడు కట్టా సురేష్, స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నేతలు, ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం యువజన సంఘం సభ్యులు,ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, మహిళలు, పురుషులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# జిల్లా సంక్షేమ అధికారిగా హైమావతి



**మెదక్ బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మెదక్ జిల్లా సంక్షేమ అధికారిగా జె.హైమావతి నియామకమయ్యారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇప్పటివరకు ఖమ్మం జిల్లా తొర్రూరు సిడిపిఓగా దాదాపు 06 సంవత్సరాలుగా పనిచేసిన హైమావతిని పదోన్నతి కల్పించి మెదక్ జిల్లా సంక్షేమ అధికారిగా ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు స్వీకరించిన. జిల్లా సంక్షేమ అధికారి హైమావతి మాట్లాడుతూ పదోన్నతి బాధ్యతను పెంచుతుందని. జిల్లా సంక్షేమ శాఖను అభివృద్ధి పథంలో నడిచే విధంగా ప్రణాళిక బద్దంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తామని ఆమె తెలిపారు. గతంలో జిల్లా సంక్షేమ అధికారిగా పనిచేసిన బ్రహ్మాజీ విధుల నుండి రిలీవై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ వెళ్లడం జరిగింది. పదోన్నతిపై మెదక్ జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన హైమావతిని జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# బిఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు మృతి

**మునిపల్లి,అక్టోబర్ 13(జనంసాక్షి):**మునిపల్లి మండల మాజీ అధ్యక్షుడు,తాటిపల్లి మాజీ సర్పంచ్,బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు అల్లం నావజ్ రెడ్డి మృతి చెందారు.అయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ రాత్రి మృతి చెందాడు.తెలంగాణ ఉద్యమాన్ని మునిపల్లి మండలంలో చురుకుగా పాల్గొని ముందుండి నడిపించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హెూం మంత్రి ఇంద్రా రెడ్డి అనుచరుడిగా వున్నారు.ఇంద్రారెడ్డి స్థాపించిన జై తెలంగాణ ఉద్యమంలో ఆయన పాల్గొని మునిపల్లి మం డలం బుదేరా చౌరస్తాలో ఆందోళన చేపట్టా రు.అనంతరం 2001లో కరీంనగర్ లో కెసి ఆర్ స్థాపించిన టిఆర్ ఎస్ ఆవిర్భావ సభకు మునిపల్లి మండలం నుంచి ప్రతినిధిగా హాజరయ్యారు. ఉమ్మ డి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ముని పల్లి మండలాధ్యక్షుడిగా, సర్పంచ్‌గా పదవులు చెప్పట్టి పలువురు మన్ననలను పొందారు. సోమవారం నాడు ఆయన స్వగ్రామం తాటిపల్లిలో అంత్యక్రియ లు జరిగాయి. మాజీ ఎమ్మె ల్యే క్రాంతికిరణ్, మాజీ జడ్పీ చైర్మన్ మం జుశ్రీ, నాయకులు జైపాల్ రెడ్డి, శశికుమార్, ఉదయ్ బాబు,బి ఆర్ ఎస్ నాయకులు, అభి మానులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో నైనా సమస్యలు పరిష్కరించండి



న్యాల్ కల్, అక్టోబర్ 14 (జనంసాక్షి) : ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు విన్నవించాం. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేశాం. చివరకు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న "ప్రజావాణి"లో పలుమార్లు ఫిర్యాదు చేశాం. సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇకనైనా కనీసం చిన్నపాటి సమస్యలైనా పరిష్కారం చూపండి అంటూ. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బాధితులు విన్నవించారు. సోమవారం న్యాల్ కల్ లోని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమా నికి మండలంలోని చీకూర్తి గ్రామంలోని మూడో వార్డులో స్తంభాలను ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన జనార్ధన్ రెడ్డి, ఆరవ వార్డులో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని భాస్కర్ ప్రజావాణిలో తహసిల్దార్ భూపాల్ కు ఫిర్యాదు చేశారు. న్యాల్ కల్ - బీదర్ జాతీయ రోడ్డుకు అతి సమీపాన ఉన్న వ్యవసాయ బావి పెను ప్రమాదకరంగా మారిందని, బావిని పూడ్చి ప్రమాదాలు జరక్కుండా చూడాలని రైతు పార్శి సంగమేశ్వర్ ప్రజావాణికి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జాతీయ ఉపాధి హామీ, ఇందిరా క్రాంతి పదం, వ్యవసాయం, విద్యుత్తు, ఆరోగ్యం, మిషన్ భగీరథ, తదితర శాఖలకు చెందిన అధికారులు ప్రజావాణికి హాజరయ్యారు.

# సంగారెడ్డి బిజెపి ఎస్టీ అసెంబ్లీ కన్వీనర్‌గా : నినవాత్ నరేష్ నాయక్



**కొండాపూర్ అక్టోబర్:14 (జనంసాక్షి):** న్యూస్ సంగారెడ్డి అసెంబ్లీ బిజెపి ఎస్టి కన్వీనర్‌గా తెలం గాణ రాష్ట్ర ఎస్టి శాఖ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్, సంగారెడ్డి ఎస్టి మోర్చా అధ్యక్షులు సంతోష్ రాథోడ్, కొండాపూర్ మండలం దొబ్బకుంట తండా యువకుడు నినవత్ నరేష్ నాయ క్‌ను నియమించినట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన పార్టీ అధిష్టానానికి కృత జ్ఞతలు తెలిపారు. తమ నియోజక వర్గంలో బిజెపి జెండా ఎగిరేల తన వంతు కృషి చేస్తా_నన్నారు.

# చికిత్స పొందుతూ పౌరాణిక కళాకారుడు మృతి

మల్దకల్ అక్టోబర్14(జనం సాక్షి)మల్దకల్ మండల్ పరిధిలోని ఎల్కూరు గ్రామానికి చెందిన చిన్న రంగస్వామి(68) శనివారం మల్దకల్ సంత కోసం పోయి వచ్చి తిరుగు ప్రయాణం సమయంలోమల్దకల్ ఎద్దులగూడెం గ్రామ సమీపంలో అకస్మాత్తుగా కుక్క అడ్డం రావడంతో బైకు మీద నుండి కింద పడి ఆయనకు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి, అనంతరం గద్వాల హాస్పిటల్కుతరలించగా అక్కడ డాక్టర్లు సూచనలు సలహాల మేరకు మెరుగైన చికిత్సకు కర్నూల్ అమిలియా హాస్పిటల్ కు తరలించారు. శని, ఆదివారాలలో అమిలియా హాస్పటల్లో ట్రీట్మెంట్ తీసుకున్నారు. ఆదివారం కర్నూల్ గవర్నమెంట్ హాస్పటల్‌కి తీసుకువెళ్లారు. సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు.మల్దకల్, ఉదండా పూర్ దేవాలయాలకు అర్చకులు నిర్వహిం చేవారు. ఆదిశిల క్షేత్రం వైభవం నాటకం ప్రదర్శనలో చిన్న రంగస్వామి అర్చకుడుగా పాత్ర చేశారు. ఈయన మృతి పట్ల జోగులాంబ గద్వాల జిల్లా కళాకారులకు,జానపద కళాకారు లకు తీరని లోటని వారు విచారం వ్యక్తం చేశారు. మల్దకల్ దేవాలయ వ్యవస్థాపక వంశీ యులు పట్వారి ప్రహ్లాద రావు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## బాధిత మహిళను పరామర్శించిన ఎమ్మెల్యే విజయుడు



**మానవపాడు, అక్టోబర్ 14(జనంసాక్షి):** ఎస్తేరమ్మకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లను ఆదేశించిన అలంపూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే విజయుడు.. ఈ సందర్భంగా మానవ పాడు మండల పరిధిలోని చిన్నపోతు లపాడు గ్రామానికి చెందిన ప్రశాంతమ్మ అలియాస్ ఎస్తేరమ్మ 10వ తేదీన బజ్జీల బండి దగ్గర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తు లు ఘర్షణ పడడ ంతో వేడిగా ఉన్న నూనె ఎస్తేరమ్మపై పడింది. కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న ఎస్తేరమ్మను ఎమ్మెల్యే విజయుడు సోమవారం పరామర్శించి మనోధై ర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశిం చారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## నల్లమలలో రికార్డు సృష్టించిన దుర్గామాత ముక్కుపుడక వేలంపాట



**అచ్చంపేట సెప్టెంబర్ 14(జనంసాక్షి,):** నియోజకవర్గ పరిధిలోని పదర మండల కేంద్రంలో దుర్గామాత ముక్కుపుడక వేలంపాటలో రికార్డు ధర పలికింది. పదర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి వద్ద సోమవారం దుర్గామాత ముక్కుపుడక వేలం పాట నిర్వహించారు. పలువురు భక్తులు పోటాపోటీగా వేలం పాటలో పాల్గొన్నారు. అచ్చంపేట మండలం నడింపల్లికి చెందిన బూరం సురేష్ యాదవ్ రూ. 8లక్షల 10వేలకు దక్కించుకున్నాడు. మూడు తులాల బంగారు ముక్కు పుడకను రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు ధరకు దక్కించుకున్నట్లు దుర్గామాత ఉత్సవాల నిర్వాహకులు తెలిపారు. బూరం సురేష్యాదవ్ మూడోసారి ముక్కుపుడకను దక్కించుకున్నాడు. గతంలోనూ రెండు సార్లు వేలం పాటలో పాల్గొని రూ. 2లక్షలు, 3లక్షలకు దక్కించుకోగా. ఈ ఏడా మాత్రం రూ.8లక్షలకు పైగా వేలం పాటలో దక్కించుకోవడంలో చరిత్ర సృష్టించాడు. రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడ దుర్గామాత, ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండలపాల వద్ద ఇంత ధర పలకలేదని తెలిసింది. బూర్గం సురేష్ యాదవ్ పదర దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

◆ మాజీ ఎంపీటీసీ జి. బలరాంరెడ్డి



**మఖ్తల్, అక్టోబర్ 14 (జనంసాక్షి) :**త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మక్తల్ నియోజక వర్గంలోని అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా నియోజకవర్గంలో మరోసారి బీజేపీ సత్తా చాటుదామని మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి అన్నారు. మక్తల్ మండల ంలోని గుర్లపల్లిలో 148వ పోలింగ్ బూత్ పరిధిలో సోమవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో కనీసం 200 లకు తగ్గకుండా బిజెపి సభ్య త్వాలను నమోదు చేయించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త క్రమశిక్షణ కలిగిన సైనికుడి వలె పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, పాపిరెడ్డి, శీను, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దేశంగా భారత్



**వనపర్తి, బ్యూరో అక్టోబర్14(జనంసాక్షి):**ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా భారత దేశం దూసుకుపోతుందని వన పర్తి జిల్లా బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్ అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా బిజెపి కార్యాలయంలో దళిత మోర్చా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో దళిత మోర్చా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మన దేశం చాలా దేశాలను ఆర్థికంగా అభివృద్ధి పరంగా వెనక్కి నెట్టివేస్తూ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా దూసుకుపోతున్న ఈ తరుణంలో కూడ దేశంలో ఉన్నటువంటి కొన్ని రాజకీయ పార్టీలు వాటి వాటి స్వలాభం కోసం సమాజంలో వైశమ్యాలు సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటు సమాజం సంఘటితం కాకుండా కుయుక్తులు పన్నుతున్నాయని నేటి సమాజం ఈ విషయంలో అప్రమత్తంగా రాజకీయ చైతన్యం కలిగి ఉండి సమాజం పట్ల పూర్తి అవగాహనతో వెలుగుతారని ఆశాభావం వ్యకతం చేశారు.ఈ సందర్భంగా దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మ్యాతరి శివశంకర్ ను ఎన్నుకొని బీజేపీ జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ ఎన్నిక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షుడు సీతారాములు జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ ఓబీసీ జిల్లా కార్యదర్శి బెన్నూర్ ఆశన్న జిల్లా పంచాయితీ రాజ్ సెల్ కన్వీనర్ విక్రమ్ రామచందర్ ,గోపి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాన్ సింగ్



**మఖ్తల్, అక్టోబర్ 14 (జనంసాక్షి) :**తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు మక్తల్ కు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారవేత్త తాన్ సింగ్ రాజ్ పురోహిత్‌ను నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా నియమితులయ్యారని జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం తెలిపారు. ఈ సందర్బ ంగా జిల్లా సైకిలింగ్ నూతన అధ్యక్షుడిగా నియమించబడ్డ తాను సింగ్ రాజ్ పురోహిత్ మాట్లాడుతూ రాష్ట్ర సైక్లింగ్ సంఘం నన్ను అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ద్వారా క్రీడాకారులను తయారు చేస్తూ వారికి మెరుగైన శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపుటకు మా సంఘం సభ్యుల సహకారంతో కృషి చేస్తానని అన్నారు. సైక్లింగ్ అసోసియేషన్‌కు పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా నియమించబడ్డ తాన్ సింగ్ రాజ్ పురోహిత్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలం, ఉపాధ్యక్షుడు బి. శ్రీనివాసులు, కోశాధికారి బి. రూప, నిర్వహణ కార్యదర్శులు అమ్రేష్, దామోదర్, రమేష్ కుమార్ అభినందించారు.

## మాజీ మంత్రి నివాసంలో దసరా సందడి



**వనపర్తి,అక్టోబర్ 14(జనంసాక్షి):** మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నివాసానికి వనపర్తి అసెంబ్లీ నియోజక వర్గం నుంచి సోమవారం తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, వివిధ వర్గాల ప్రజల సందర్శనతో దసరా సందడి నెలకొంది . జమ్మి పత్రి దసరా బంగారం పూల బొకేలు అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆప్యాయత పలకరింపులు,అనురాగ కౌగిలింతలతో పండుగ వాతావరణం కనిపించింది. హయాంలో జారీ చేసిన నోటిఫికేషన్ల ఆధారంగా ఉద్యోగాలు సాధించిన పలువురిని నిరంజన్ రెడ్డి సన్మానించారు . నూతన గృహప్రవేశం చేసిన ఎల్ఐసి ఎజంటు ఎం.జ్యోతి, నాగరాజు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం నందిని హెూటల్ యజమాని లింగాల లతా మునిశ్వర్ మనవరాలు ధృతీ మొదటి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారిని ఆశీర్వదించారు.నాయిబ్రాహ్మణ నాయకులు అశ్వని ఉమామహేశ్వరి ,రమేష్ కూతురు భువనేశ్వరి అజిత్ నిశ్చితార్థ వేడుకలలో పాల్గొని కాబోయే వధూ వరులను ఆశీర్వదించారు. పార్టీ నాయకులు కృష్ణా నాయక్ కుమారుడు శంకర్ నాయక్ ఇరిగేషన్ ఏ.ఈ గా ఉద్యోగం సాధించినందుకు ఆయనను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్,పి.కురుమూర్తి యాదవ్,మాజీ మార్కెట్ ఛైర్మెన్ లక్ష్మారెడ్డి, రాళ్ళ కృష్ణయ్య, నందిమల్ల అశోక్,మాణిక్యం, ధర్మా నాయక్,గులాం ఖాదర్ ఖాన్, నీల స్వామి, జోహేబ్ హుస్సేన్, నాగవరం వెంకటయ్య,స్టార్ రహీమ్, యుగంధర్ రెడ్డి వజ్రాల రమేష్, తోటశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భాజపా బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు






**సంగారెడ్డి ప్రతినిధి , అక్టోబర్ 14(జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతోందని, భాజపాలో చేరెందుకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ముందుకు తరలి వస్తున్నారని సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఇంచార్జ్ అరుణ స్పష్టం చేశారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రా అండ్ మహీంద్రా, మొగుడ ంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ పాటిల్ శోభారాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల కోసం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మహిళలు పెద్ద సంఖ్యలో సభ్యత్వం నమోదు చేసుకుంటున్నారని అన్నారు. జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా సభ్యత్వం నమోదు చేస్తామని తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మీనాక్షి గౌడ్, జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ పాటిల్ శోభారాణి, భాజపా మహిళా మోర్చా శ్రేణులు సుచిత్ర, విద్య, జయశ్రీ, విశాల, ప్రభావతి, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సాయిబాబా మరణం అత్యంత బాధాకరం

◆ సాయిబాబా మరణానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి ◆ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్



**చేర్యాల, (జనంసాక్షి) :** పౌరహక్కుల నేత, విప్లవ మేధావి ప్రొఫెసర్ జీ ఎన్ సాయిబాబా మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రొఫెసర్ సాయిబాబాను మతోన్మాద మోడీ ప్రభుత్వం ఏడు సంవత్సరాలకు పైగా మహారాష్ట్ర జైలులో నిర్బంధించిందని అన్నారు. 90 శాతం అంగవైకల్యం కలిగిన సాయిబాబాకు కనీసం వైద్య సదుపాయం కూడా కల్పించకుండా మానసిక, శారీరక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. సాయిబాబా మరణానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. సాయిబాబా మృతికి ప్రగాఢ సంతా పాన్ని, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు సానుభూతిని తెలియజేశారు. దోపిడి వ్యవస్థ నిర్మూలనకై నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కొరకు, మతోన్మాద పాసిజానికి వ్యతిరేకంగా పోరాడటమే కామ్రేడ్ సాయిబాబాకి నిజమైన నివాళి అర్పించిన వాళ్ళమౌతామని ఆయన అన్నారు. వారి వెంట సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఈరి భూమయ్య, సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు గూడెపు సుదర్శన్, గజ్జల సురేందర్, మహేష్, వినయ్ రెడ్డి ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిని కలిసిన ఎన్ఎంఆర్



**జిన్నారం, అక్టోబర్ 14(జనంసాక్షి):** గుమ్మడిదల మండల కేంద్రం నుండి పటాన్ చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్‌ని సోమవారం ఉదయం గుమ్మడిదల మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ నడిమింటి నరేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాట శ్రీనివాస్ గౌడ్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,ఆంజనేయులు, వెంకటరెడ్డి, మేకల యాదగిరి, రవీందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్, నరేష్, కృష్ణ, రమేష్, డప్పు శీను అజయ్ దినేష్, సాయి యాదవ్, మురళి యాదవ్, దీక్షిత్ తదిరులు పాల్గొన్నారు.

## దసరా అలయ్ బలయ్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**మెదక్‌బ్యూరో,అక్టోబర్14(జనంసాక్షి):** దసరా పండగ సందర్భంగా జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నాయకులతో, కార్యకర్తలతో సందడిగా మారింది. అలయ్ బలయ్‌లో శుభాకాంక్షలు తెలపడానికి సోమవారం పార్టీ కార్యాలయానికి వచ్చిన అందరిని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా పలకరిస్తూ పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలపడం కార్యకర్తల్లో ఎంతో సంతోషాన్ని నింపింది. అనంతరం కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అతిపెద్ద పండగ దసరా పర్వదినాన అందరికీ గుర్తొచ్చేది పాలపిట్ట, జమ్మిచెట్టు అన్నారు. అలయ్ బలయ్ సందర్భంగా అందరినీ కలుసు కోవడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ చిల పరిషత్ అధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్ భీమరి.కిషోర్, ఆర్కే శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, మాయ. మల్లేశం మెదక్ నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు అంజా గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, పట్లోరి రాజు, మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, నాయకులు లింగ రెడ్డి,కిష్టయ్య,సాయిలు, రాజు, మెహన్, పాపయ్య, మహమ్మద్, రామచంద్ర రెడ్డి, నరేందర్ రెడ్డి,షేక్ రెడ్డి, సంజీవ రెడ్డి, మేకల సాయిలు,లింగం,, సతీష్ రావు రాజేశ్వరరావు, సాయిలు,రాజు,శివ,కిరణ్, శ్రీకాంత్ సాగర్, వినయ్, భువన్, సుభాష్, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్ల సౌకర్యార్థం అందుబాటులోకి గోదాములు

◆ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**మెదక్‌బ్యూరో,అక్టోబర్14(జనంసాక్షి):** జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బియ్యం అందజేయుటకు సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎఫ్‌సిఐ గోదాం అందుబాటులోకి తీసుకువచ్చా మని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మెదక్ పట్టణంలో సిడబ్ల్యుసి గోదామును జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మిల్లర్లు ఎఫ్‌సిఐకు బియ్యం అందజేయడం ప్రతి సారి వారి నుండి సమస్యల ఉత్పన్నమవుతున్న సందర్భంలో ఈ సమస్య నుండి బయటపడేందుకు జిల్లాలో సిడబ్ల్యుసి గోదాం నిర్మించుకొని ఈరోజు ప్రారంభించుకోవడం జరిగింద న్నారు. జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బియ్యం అందజేయుటకు, జిల్లాలో మిల్లర్లకు ఇచ్చిన ధాన్యం రికవరీ కూడా చాలా సులభతారం కావడానికి ఈ గోదాం సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా అధికారి సురేష్ రెడ్డి, జిల్లా మేనేజర్ హరికృష్ణ ఎఫ్ సి ఐ అధికారులు మరియు మిల్లర్లు పాల్గొన్నారు.

## కేఫ్‌ను ప్రారంభించిన్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్‌నగర్,రూరల్,(జనంసాక్షి):** హైదరాబాద్ లోని లక్డీకపూల్‌లో సోమవారం హైదరాబాద్ బ్లూ ఓషన్ కేఫ్‌ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయ రెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఎమ్మెల్యేకు , కార్పొరేటర్ శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన, శుద్ధమైన ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మారే పల్లి సురేందర్ రెడ్డి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యత

◆ 22,23వ వార్డులో శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్, ఆర్సీ, అక్టోబర్ 14(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రమైన పట్టణాన్ని సుందరీకరణ చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగానే పలు కాలనీలలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని. ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం మునిసిపాలిటీ పరిధిలోని 22,23వ వార్డులో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేతో పాటు కౌన్సిలర్లను సన్మానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం పరిపాలన అనుమతులు లేకుండానే కొన్ని రోడ్డులు వేయడం జరిగిందని. కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతో పనులను మధ్యలోనే నిలిపివేయడం జరిగిందని అన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రణాళికలతో ముందుకు సాగుతున్న తాను నిధుల మంజూరు తోనే సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరుగుతుందని గుర్తు చేశారు. పట్టణంలో ప్రజల సమస్యలు పరిష్కరించడం లక్ష్యంగా తాను పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తీగల సునీంద్ర, కౌన్సిలర్లు శ్రీనివాసులు, నిజాముద్దీన్, బచ్చన్న యాదవ్, పద్మమ్మ, సుల్తాన్, శ్రీనివాసులు తోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## సంజీవన్ రావు పేట బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

◆ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్





**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14(జనంసాక్షి):** కలుషితమైన బావినీరు త్రాగి అస్వస్థతకు గురైన బాధితులకు మెరుగైన వైద్యం అందించి త్వరితగతిన కోలుకునే విధంగా జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి, స్థానిక నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులకు ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ ఆదేశించారు. ఇటీవల నారాయణఖేడ్ మండలంలోని సంజీవన్ రావుపేట గ్రామంలో కలుషిత మైన బావినీరును తాగి ఇద్దరు మృతి చెందగా, మరో 50 గురు అస్వస్థకు గురైన విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎంపీ సోమవారం ఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను నేరుగా పరామర్శించారు. ఏమాత్రం ఆందోళన పడవద్దని, ప్రభుత్వం, అధికార యంత్రాంగం అన్ని విధాల మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసు కుంటుందని రోగులకు ఎంపీ భరోసా ఇచ్చారు. జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ గాయత్రీ దేవితో నేరుగా చరవాణిలో మాట్లాడుతూ బాధితులకు కొనసాగుతున్న చికిత్స, ఇతరత్రా వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంజీవన్ రావుపేటలో మెరుగైన పారిశుద్ధ్యం, త్రాగనీరు సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ అధికారులను ఎంపీ ఆదేశించారు. రోగులను పరామర్శించిన వారిలో ఎంపీతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మె రషీద్, సాహిర్ అలీ, శంకర్ ముదిరాజ్, విట్టల్ రెడ్డి, సాయిలు, సంఘన, వైద్యనాథ్,తదితరులు ఉన్నారు.

## ఎర్ర రాణికి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం

◆ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ఘన నివాళులు



**చేర్యాల,(జనంసాక్షి):** సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన మేడిపల్లి ఎర్రరాణికి డీఎస్సీ ఫలితాలలో ఇంగ్లీష్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా ఎస్సీ మహిళాలో మొదటి స్థానాన్ని సంపాదించారు. సోమవారం మాల మహానాడు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎర్రరాణి అనిల్ కుమార్ మాట్లాడుతూ. డాక్టర్ బాబా సాహె బ్ అంబేద్కర్ వల్లనే తనకు ఉద్యోగం వచ్చిందని అన్నారు. ఉద్యోగం వచ్చిన సందర్భంగా రాణి మేడిపల్లి అనిల్ కుమార్ అంబేద్కర్ పేరు మీద బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి తమ వంతుగా కొంత డబ్బును జమ చేస్తామని తెలిపారు. ఈ డబ్బులతో ఎవరైనా పై చదువుల కోసం ఇబ్బంది ఉంటే వారికి తోచిన సాయం అందించేందుకు ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్త్యాల మాల మహానాడు గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కంగ్టి తహసీల్దార్ బదలి



**కంగ్టి, అక్టోబర్ 14(జనంసాక్షి):** మండల కేంద్రం ఐనా కంగ్టి లో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ విష్ణు సాగర్, సోమవారం నాడు బదలి అయ్యారు, బదలిలో అందోల్ మండ లానికి వెళ్లినట్టు సమాచారం, తాసిల్దార్ విష్ణు సాగర్ కంగ్టి లో 14నెలల పాటు విధులు నిర్విం చడం జరిగిందని తెలిపారు. వారు మారుమూల మండలం లో ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతోషం అని ఇక్కడి ప్రజలకు, తోటి సహా ఉద్యోగులు కలసి మండలం అభివృద్ధి వైపు తీసు కోని వెళ్ళమని, ఇంకా అభివృద్ధి చెందాలని, తెలిపారు, తాసిల్దార్ విష్ణు సాగర్‌ను తోటి సహా ఉద్యో గులు సన్మానం చేసి వీడ్కోలు పలికారు.

## నేటి నుండి గాలి కుంటు నివారణ టీకాలు



**న్యాల్ కల్, అక్టోబర్ 14, (జనంసాక్షి) :** పాడి ఆవులు, గేదెలు, ఎద్దులు, కోడి దూడలకు గాలికుంటు నివారణ టీకాలు వేయనున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ గణేష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 నుండి నవంబర్ 15 వరకు నెల రోజుల పాటు కానీ ప్రత్యేకంగా "గాలికుంటు నివారణ టీకాల" కార్యక్రమాన్ని చేపట్టినట్లు, పశు పోషకులు, పాడి రైతులు, రైతులు సద్వినియోగం చేసు కోవాలని వైద్య అధికారి సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ముందస్తుగా ప్రకటించిన తేదీల వారిగా ప్రత్యేకంగా శిబిరాలను ఏర్పాటు చేసి టీకాలను వేయనట్లు తెలిపారు. ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కొనసాగుతుందన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు . సమీకృత జిల్లా కార్యాలయల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 30 ఫిర్యాదులను స్వీకరించారు . జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) మోహన్ రావు లకు అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, ఎం.పి.లు, మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు , వి.ఐ.పి.ల నుండి వచ్చిన లేఖలకు సంబంధిత అధికారులు వెంటనే సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల అమలుకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డ్ స్థాయిలో కమిటీలు ఏర్పాటుకు ప్రతిపాదనలు వెంటనే పంపాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ చైర్మన్ గా, స్వయం సహాయక మహిళా సంఘాల నుండి ఇద్దరు మహిళలు, అభివృద్ధి పై ఆసక్తి కలిగి వున్న ముగ్గురు సభ్యులను గ్రామం నుండి నియమించాలని, ఇందులో ఒకరు ఎస్.సి., ఒకరు బి.సి.,లు ఉండాలని, పంచాయతీ కార్యదర్శి కన్వీనర్ గా ప్రజా ప్రతినిధులతో సంప్రదించి వెంటనే ఏర్పాటు చేయాలని , వార్డ్ స్థాయిలో వార్డ్ కౌన్సిలర్ చైర్మన్ గా, స్వయం సహాయక మహిళా సంఘాల నుండి ఇద్దరు మహిళలు, ముగ్గురు స్థానిక సభ్యులను ఇందులో ఒకరు ఎస్.సి., బి.సి.,లు ఉండాలని, వార్డ్ ఆఫీసర్ కన్వీనర్ గా కమిటీ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ప్రజా ప్రతినిధులు శాసన సభ్యులతో సంప్రదించి వెంటనే పంపాలని అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదం తో జిల్లా కలెక్టర్ కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్.పి. సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి.అర్.డి.ఓ నర్సింహులు వివిధ శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సంఘటితంతోనే దేశ రక్షణ

## పేటలో వైభవంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తల కవాతు

## హారతులు పట్టి పూలు చల్లి స్వాగతించిన మహిళలు



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** హిందువుల సంఘటితం తోనే భారత దేశానికి రక్షణ అని ఆర్ ఎస్ ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ జీ అన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత వసంతాలు విజయదశమి సంబరాలు సోమవారం వైభవంగా జరిగాయి.సాయంత్రం పళ్ల హనుమాన్ మందిరం నుంచి వందలాది మంది ఆర్ ఎడ్ ఎస్ కార్యకర్తలు పూర్తి గణవేశ్ తో కవాతు ప్రారంభించి శివాజీ నగర్,సరాఫ్ బజార్,సెంటర్ చౌక్,మెయిన్ రోడ్,వీరసావర్కర్ చౌరస్తా సత్యనారాయణ చౌరస్తా గుండా శ్రీ ఫంక్షన్ హాల్ కు చేరుకుంది.కవాతు దారి పొడుగునా మహిళలు అడుగడుగునా హారతులు పట్టి పూల వర్షం కురిపించి అర్ ఎస్ ఎస్ కార్యకర్తలకు ఘన స్వాగతం భారత్ మాతకు,శ్రీ రామునికి జయజయ ధ్వానాలు పలికారు.అనంతరం శ్రీ ఫంక్షన్ హాల్ లో డాక్టర్ మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రాంత ప్రచారాక్ లింగం శ్రీధర్ జీ మాట్లాడుతు భారత దేశం నాట్ నుంచి నేటివరకు ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నదని అన్నారు.దేశరక్షన దేశ ప్రజల చేతిలోనే ఉందని అన్నారు.ఇరుగు పొరుగు దేశాల్లో హిందువులు రక్షణ లేక అల్లాడుతున్నారని అన్నారు. అందుకు తాజాగా బంగ్లాదేశ్ లో జరిగిన హిందువులపై ఆలయాలపై జరిగిన దాడులే నిదర్శనం అన్నారు.కానీ భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తర్ణంలో కొన్ని దేశాలకు ముఖ్యంగా దేశంలోని కొన్ని శక్తులకు కంటగింపుగా ఉందన్నారు.దాంతో అంతర్గత శత్రువులు బాహ్య శత్రువులకన్నా అపాయకారులని అన్నారు.ఆశక్తులు నాటి నుంచి నేటి వరకు అదే పోకడ పోతున్నాయని అన్నారు.ఆనాడే గురూజీ,డాక్టర్ బాలసాహెబ్ దేవరస్ గుర్తించి హిందువుల్లో సంఘటితం తీసుకు రావడానికి,దేశభక్తి పెంపొందించడానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ను స్థాపించారని తెలిపారు.ఆశాఖలు నేడు గ్రామగ్రామాన దేశ విదేశాలకు వ్యాప్తి చెందాయని అన్నారు.అయినప్పటికీ భారతదేశ వినాశనానికి అంతర్గత,బాహ్య శక్తులు కుట్రలు చేస్తూనే ఉన్నాయని అన్నారు.దేశ రక్షణ కోసం ఆకుట్రలను పటాపంచలు చేసేందుకు హిందువులు ఐక్యం సంఘటితం కావాలని కోరారు.

# 9వ కౌన్సిలర్ యు మహేష్ ఆధ్వర్యంలో దసరా పండుగ బహుమతుల ప్రధానం






**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో 9వ వార్డు కౌన్సిలర్ యు.మహేష్ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని ఆటలు, పాటలు, డ్యాన్స్ కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం తొమ్మిదవ వార్డులోని ప్రతి మహిళకు రెండు రవికలు, గాజులు, తమలపాకు, అరటిపండు, వక్కలు పంపిణీ చేశారు. యు.మహేష్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ జూనియర్, సీనియర్ వాళ్లకు ఆటలు నిర్వహించారు.మొదటి బహుమతి 12,222 రూపాయలు,రెండవ బహుమతి 6,666 రూపాయలు నగదును అందజేశారు.కర్రెమ్మ గుడి,మైసమ్మ గుడి దగ్గర నిర్వహించిన బతుకమ్మ ను ఆడిన బతుకమ్మను రంగురంగుల పువ్వులతో ప్రతిభ తో కనబర్చిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు.మహిళలకు డ్యాన్స్ ప్రోగ్రామ్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యు.మహేష్ మాట్లాడుతూ..మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆయన తెలిపారు.యూత్ చెడుదారులకు వెళ్లకుండా సమన్వయంతో క్రీడలు ఎంతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు.దసరా పండుగ సందర్భంగా అందరికి శు భాకాంక్షలు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి,మహిళలను యువతను ఉత్తేజపరిచిన కౌన్సిలర్ యు.మహేష్ ను యూత్,పెద్దలు మహిళలు అభినందించారు.ఈ కార్యక్రమంలో మహేష్ యూత్ సభ్యులు యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆంధ్ర ఉద్యోగుల పెత్తనం



## నాగర్ కర్నూల్ కరెంట్ ఆఫీస్‌లో ఆంధ్ర అధికారుల పెత్తనం ఏమిటి : బిఎస్పీ

**నాగర్ కర్నూల్ ఆర్సీ అక్టోబర్ 14(జనంసాక్షి):** బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ కరెంట్ డీఈ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ మాట్లాడుతూ అవినీతి, ఆంధ్ర అధికారి ఐనా ఏఈ గోపాల్ రెడ్డినీ వెంటనే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఒక బాధ్యత యుతమైన ప్రభుత్వ అధికారి చందుబట్ల గ్రామానికి చెందిన కిష్టమ్మ కు సంబంధించిన కరెంట్ బిల్లు విషయంలో, పేదల కులాన్ని అవమానించేలా మాట్లాడటం తగదని హెచ్చరించారు. అది అతని వృత్తి ధర్మం కూడా కాదని అన్నారు. శాఖ పరమైన చర్యలు తీసుకోకపోతే డీఈ ఆఫీస్ ముందు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఆంధ్ర ఉద్యోగులను తెచ్చి నాగర్ కర్నూల్ లో నియమించుకున్నడనీ, ప్రస్తుత ఎమ్మెల్యే ఐనా ఆంధ్ర ఉద్యోగులను తిరిగి వెనక్కి పంపాలని కోరారు. తక్షణమే నాగర్ కర్నూల్ కరెంట్ ఏఈని సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, అసెంబ్లీ కమిటీ నాయకులు మడుపు నాగేష్, తెల్కపల్లి మండల అధ్యక్షులు బాల నాగులు, తిమ్మాజీపేట్ మండల అధ్యక్షులు రాజు, నాయకులు శేషతదితరులు పాల్గొన్నారు.

# ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**మానవపాడు (జనంసాక్షి) :** అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండల పరిధిలోని చెన్నిపాడు గ్రామానికి చెందిన కొత్తింటి నారాయణరెడ్డి (93) అనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే విజయుడు మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# హిందూ దేవుళ్లపై దాడులు చేస్తే ఊరుకోం..

## ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ధ్వంసం ఘటనపై ఎంపీ డీకే అరుణ ఆగ్రహం



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవరిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, హిందూ దేవాలయాలపై , దేవుళ్ళ విగ్రహాల ధ్వంసంకు పాల్పడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లదని , ఖబర్దార్ అంటూ మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం ఘటనపై ఆమె స్పందించారు. ఈ సందర్భంగా ఆమె "జనం సాక్షి" తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతల విషయంలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు . కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పనితీరు వల్లే తెలంగాణలో హిందూ ఆలయాలు, దేవుళ్లపై దాడులు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు.

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## డీఎస్పీ నల్లపు లింగయ్య




**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** సోమవారం డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎన్ లింగయ్య ఆధ్వర్యంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 05 మంది బాధితులు డిఎస్పీ గారిని కలిసి సమస్యలను తెలిపి అర్జీలు ఇవ్వడం జరిగింది. వారి సమస్యలను విన్న డీఎస్పీ గారు సంబంధిత సిఐ, ఎస్ఐ పోలీసు అధికారులకు ప్రత్యక్షంగా ఫోన్ లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు ముందస్తుగా బాధితుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించినచో చాలా వరకు జరగబోయే నేరాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు, బాధితులకు అండగా ఉండి న్యాయ సహాయం అందించడానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయాలన్నారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు, బాధితుల ఫిర్యాదు మేరకు చేపడుతున్నా దర్యాప్తు పూర్వాపరాలను బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు సైబర్ నేరాలకు కంప్లైంట్ చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుంచుకోవాలని అన్నారు.